

అయ్యప్ప మాల ధరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

## అయ్యప్ప మాల ధరించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్, నవంబర్ 15: జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అయ్యప్ప మాల ధరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ నంబూద్రి మాలధారణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానుకోట నియోజకవర్గాన్ని శాయశక్తులా అభివృద్ధి చేశానని, తనను ప్రజలు గుర్తుపెట్టుకొని మూడోసారి ఎమ్మెల్యేగా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయమంటే తెలియని వాళ్లను ప్రజాప్రతినిధులను చేస్తే వారు ప్రజలను గుర్తు పెట్టుకుంటారా..? ప్రశ్నించారు. మానుకోట ప్రజలు సౌమ్యులు, ఆలోచన శక్తి పరులని, వారు మంచి నిర్ణయంతో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి కటాక్షంతో మళ్లీ మానుకోట ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తానని పేర్కొన్నారు. గురు స్వాములు మస్తాన్, ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, కుమారుడు సూర్యచంద్ర, కుమార్తె తేజస్విని, పార్టీ నాయకులు మార్నేని వెంకన్న, రఘు, కిరణ్, గద్దె రవి, చిదిరాల శరత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం మంగతాయి

## సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

**కాంప్లెక్స్ హెచ్‌ఎం మంగతాయి**

నెల్లికుదురు, నవంబర్ 15: ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను మెరుగు పర్చేందుకు నిర్వహించనున్న కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకొని ఇక్కడ నేర్చుకున్నది పాఠశాలల్లో అమలు చేసి విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జే మంగతాయి సూచించారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించి కాంప్లెక్స్ సమావేశాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. బోధన ఉపకరణాలతో బోధిస్తే పాఠ్యాంశాలను విద్యార్థులు అవగాహన చేసుకోగలుగుతారని తెలిపారు. బోధనలో వినూత్న పద్ధతులు పాటించాలని, పాఠ్యాంశాలను ఎక్కువ కాలం గుర్తుంచుకోవడంతో పాటు మక్కువ పెరుగుతుందని చెప్పారు. తొలిమెట్టు నిర్వహణ-విద్యార్థుల అభ్యసన ఫలితాలు, పాఠ్య పుస్తకాలు, బోధన ప్రణాళికలు, కృత్య పుస్తకాల మధ్య అనుసంధానం, వారంతం, మాసాంతపు పరీక్షల మూల్యాంకనం, తల్లిదండ్రుల సమావేశం, టీఎల్‌ఎం తయారీ తదితర వాటిపై అవగాహన కల్పించారు. సమావేశంలో మేచరాజుపల్లి పీఎస్ హెచ్‌ఎం, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ ఎం సంపత్‌రావు, ఆర్పీలు శాగంటి స్వామి, కే రాకేశ్ కుమార్, కాంప్లెక్స్ సీఆర్పీ బైరు కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానుకోటపై ఎగిరేది గులాబీ జెండానే..

- అభివృద్ధిని వివరిస్తూ, మ్యానిఫెస్టోను చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు
- మానుకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌నాయక్



గూడూరు: మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న భరత్‌కుమార్‌రెడ్డి, నాయకులు

ఇనుగుర్తి, నవంబర్15: మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గెలుపును ఎవరూ ఆపలేరని, మరోసారి మానుకోటపై ఎగిరేది గులాబీ జెండానే అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు చిన్ననాగారంలో పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ.. మ్యానిఫెస్టోను చూపుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శంకర్‌నాయక్‌ది అన్నారు. మరోసారి శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మానుకోటను ఐటీ హబ్‌గా మారుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, సర్పంచులు దార్ల రామ్మూర్తి, గాయపు జయపాల్ రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పింగిళి రజితా శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సధాకర్, బేతమల్ల చంద్రయ్య, రైతు కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, ఆత్మ డైరెక్టర్ మునిగంటి కుమార్, మండల యూత్ సమన్వయకర్త వడపెల్లి సందీప్, గ్రామ యూత్ అధ్యక్షుడు అనిల్‌యాదవ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు బైరు వినయ్‌గౌడ్, బత్తిని మురళి, నాయకులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి: ఎన్నికల కరపత్రం చూపుతూ అవగాహన కల్పిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

మహబూబాబాద్ రూరల్: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని బీఆర్‌ఎస్ మండల యూత్ నాయకుడు మందుల రఘు అన్నారు. బుధవారం నడివాడ గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పాలకులు పేదల ప్రజల గురించి పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ బీసీ బంధు, మైనార్టీ బంధు అమలు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలను మోసం చేసే విధానాలను అమలు చేస్తున్నారని, వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీయే ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో పెదగాని గుట్టయ్య, శ్రీపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కేసముద్రం: సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పెనుగొండ ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న అన్నారు. బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలింపించాలని మండలంలోని పెనుగొండ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని, పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా అందస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలుష, రమేశ్, నలమాల జగన్, లక్ష్మయ్య, ముదిగిరి కుమారస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

### ఆప్యాయంగా పలకరిస్తూ.. పనులు చేస్తూ..

గూడూరు: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ.. వారితో పనులు చూస్తూ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజలలో తిరుగుతూ కురగాయలు తరుగుతూ, అంట్లు తోముతూ, కుట్టు మిషన్ కుట్టి సహాయం చేస్తూ ప్రజలను ఆకర్షించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, బోడ కిషన్, నూకల సురేందర్, ఏదునూరి వెంకన్న, చీదురు వెంకన్న, కఠార్‌సింగ్, సమ్మక్క, విజయ్, పెసరి శివ, బోడ ఎల్లయ్య, రెడ్యా, రాములు, కుమార్, హైమద్, పాషా పాల్గొన్నారు.



ఇనుగుర్తి: రైతుకు మ్యానిఫెస్టో వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



కేసముద్రం: కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మహబూబాబాద్ రూరల్: నడివాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనది

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రమేశ్ అన్నారు. బుధవారం పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన వారికి యాజమాన్యం బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, శ్రీధర్ రెడ్డి, ఉప్పలయ్య, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.



స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

## నేడు మండలంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

గూడూరు, నవంబర్15: బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ నేడు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 8:30గంటలకు బొద్దుగొండ, 9:30గటలకు కొల్లాపురం, 11 గంటలకు ఎర్రకుంటతండా, 12:30గంటలకు మట్టెవాడ, 3 గంటలకు హనుమాన్‌తండా, 5 గంటలకు ఊట్ల గ్రామంలో ప్రచారం ఉంటుందని, మండల ముఖ్యనాయకులు, ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## బిర్సాముండా స్ఫూర్తితో ముందుకు సాగాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15: ఆదివాసీలను ఏకం చేసి వారి హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన బిర్సాముండాను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం బిర్సాముండా జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో జన్మించిన బిర్సాముండా చిన్నతనంలోనే బ్రిటీష్ పాలకుల విధానాలు, దోపిడీపై పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి, సురేశ్, పైండ్ల యాకయ్య, మంద శశికుమార్, పీ వెంకన్న పాల్గొన్నారు.

బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కిషన్‌నాయక్

